08-02-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - బ్రాహ్మణులైన మీరే ఈశ్వరీయ విద్యార్థులు, మీకు తండ్రి రచయిత మరియు రచనల జ్ఞానాన్ని ఇచ్చి మాస్టర్ జానీ-జాననహార్ గా (సర్వమూ తెలిసినవారిగా) తయారుచేసారు, ఇప్పుడు మీరు అన్నీ తెలుసుకుంటారు"

ప్రశ్న:- ఇతరులకు అర్థం చేయించే నషా ఏ పిల్లలలో ఉంటుంది?

జవాబు:- ఎవరి వద్దనైతే జ్ఞాన నిధి ఉంటుందో, ఎవరైతే స్వయం ప్రతి విషయాన్ని అర్థం చేసుకొని ధారణ చేస్తారో, వారే ఇతరులకు నషాతో అర్థం చేయించగలరు. మీరు నషాతో అందరికీ తండ్రి పరిచయాన్ని ఇచ్చి వారి నుండి వారసత్వాన్ని తీసుకునే విధిని తెలియజేయాలి.

పాట:- భాగ్యాన్ని మేల్కొలుపుకొని వచ్చాను... (తక్దీర్ జగాకర్ ఆయీ హూ...)

ఓం శాంతి. నిజానికి ఈ పాటలను పాడాల్సిన అవసరం లేదు. కానీ ఆహ్లాదపరిచేందుకు ఈ శబ్దము చేయవలసి ఉంటుంది. నిజానికి ఆత్మ శబ్దం చేయవలసిన అవసరం లేదు. ఆత్మ శబ్దానికి అతీతంగా నిర్వాణధామానికి వెళ్ళాలనుకుంటుంది. ఎన్నో భాజా-భజంత్రీలను, చప్పట్లను మొదలైనవాటిని విని ఆత్మ అలసిపోయింది, అందుకే ఇప్పుడు - ఓ భగవంతుడా, నన్ను తీసుకువెళ్ళండి అని తండ్రిని తలచుకుంటుంది. ఇది మాకు తండ్రి అర్థం చేయిస్తున్నారని పిల్లలకు తెలుసు. ఏ విధంగా ఇంట్లో తండ్రి మరియు తాతగారు, ఇరువురూ పిల్లలూ-పిల్లలూ అని అంటారు. తాతగారు - మనవలూ, ఇలా రండి అని అనరు. ఇరువురూ - పిల్లలూ, ఇలా రండి అనే అంటారు. ఇక్కడైతే తండ్రి మరియు తాతగారు, సాకారుడు మరియు నిరాకారుడు ఇరువురూ కలిసి ఉన్నారు. నిజానికి వీరు మనుష్యమాత్రులందరికీ తండ్రి మరియు తాతగారు. కావున తప్పకుండా పరమపిత పరమాత్మ సృష్టిని రచించేందుకు రావాల్సి ఉంటుంది. మీకు బ్రహ్మాకుమారులు, కుమారీలు అన్న ఎంతో మంచి పేరును పెట్టడం జరిగింది. ఆబూలో కూడా అదర్ దేవి మరియు కుమారీ కన్య యొక్క మందిరాలు ఉన్నాయి. కావున ఒక్క కన్య మాత్రమే ఉండరు కదా, తప్పకుండా ఎంతోమంది ఉంటారు. ఇరువురివీ వేరు-వేరు మందిరాలు. అదర్ కుమారీ అని ఎవరిని అంటారు, కుమారీ కన్య అని ఎవరిని అంటారు - ఇది మీకే తెలుసు. వీరు శివశక్తులు. లోపల ఎంతో పెద్ద మందిరం నిర్మించబడి ఉంది. ఎన్నో గదులు ఉన్నాయి. కావున మందిరం కూడా కుమారీలు మరియు అదర్ కుమారీలు ఎందరో ఉన్నారు అన్న సాక్ష్యాన్ని ఇస్తుంది. చిత్రాలు ఏవైతే తయారుచేస్తారో, అవి కూడా వారు ఒకప్పుడు ఉండి వెళ్ళారు అన్నదానికి స్మృతిచిహ్నము. ఏ విధంగా దేవీ-దేవతల చిత్రాలు ఉన్నాయి, తప్పకుండా వారు ఒకప్పుడు ఉండి వెళ్ళారు. వారు విశ్వాధిపతులుగా ఉండేవారు. ఇప్పుడు అలా లేరు. విశ్వ రచయితయే భారత్ ను విశ్వాధిపతిగా తయారుచేసారు. అది ఎలా? అలా ఇప్పుడు ప్రత్యక్షముగా తయారవుతున్నారు. ఇప్పుడు ఇది కలియుగము. సత్యయుగములో ఒక్క ఆది సనాతన దేవీ-దేవతా ధర్మమే ఉంటుంది. కలియుగములో అనేక ధర్మాలు మరియు అనేక ప్రజల రాజ్యాలు ఉన్నాయి. పిల్లలైన మీరు ఎప్పుడైతే వింటారో, అప్పుడు తండ్రి యథార్థ రీతిగా, సరిగ్గా అర్థం చేయిస్తున్నారని అర్థం చేసుకుంటారు. కానీ కొందరు ఏదో ఒక కారణానికి వశమై, మాకు ధారణ జరగడం లేదు కావున ఇతరుల చేత కూడా ధారణ చేయించలేము, ఏదో ఒక విఘ్నము ఉంటుంది, మేము డల్ స్టూడెంట్స్ అని అంటారు. కానీ తండ్రి అయితే ఎంతో బాగా అర్థం చేయిస్తారు. అనేకమంది మనుష్యులు ఉన్నారు, అనేక ధర్మాలు ఉన్నాయి. 5000 సంవత్సరాల క్రితం భారత్ స్వర్గంగా ఉండేది. చాలా కొద్దిమంది మనుష్యులు ఉండేవారు. కేవలం సూర్యవంశీయులు మరియు చంద్రవంశీయులు ఉంటారు, ఆ ఆత్మలు పరంధామం నుండి తమ పాత్రను అభినయించేందుకు వచ్చారు. మిగిలిన ధర్మాల ఆత్మలందరూ నిర్వాణధామంలో ఉండేవారు. ఇప్పుడు అనేక ధర్మాలు ఉన్నాయి, కేవలం దేవీ-దేవతా ధర్మమే కనుమరుగైపోయింది, కావున తప్పకుండా మళ్ళీ సత్యయుగము తయారవుతుంది. పరమపిత పరమాత్మయే వచ్చి స్వర్గాన్ని రచించాల్సి ఉంటుంది. భక్తులు ఎవరైతే భగవంతుడిని తలచుకుంటారో, వారికి భక్తి ఫలాన్ని ఇచ్చేందుకు కూడా తండ్రికి ఇక్కడకు రావాల్సి ఉంటుంది. మిగిలిన వారందరినీ తిరిగి ముక్తిధామానికి తీసుకువెళ్ళాల్సి ఉంటుంది. ఇంకెవ్వరూ తిరిగి తీసుకువెళ్ళలేరు. ఒక్క గురువుకైనా గతి, సద్గతుల మార్గం తెలిసి ఉన్నట్లయితే వారి వెనుక లక్షలాది మంది శిష్యులు కూడా వెళ్ళేవారు. ఆ యాత్రలలోనైతే వెళ్ళి మళ్ళీ తిరిగి వస్తారు. కానీ ముక్తిధామం నుండి అసలు ఎందుకు తిరిగి రావాలి? ఒక్కరికి దారి తెలిస్తే అందరినీ తీసుకువెళ్తారు. ఇప్పుడు ఒక్క తండ్రి వచ్చారు కావున మీ అందరికీ మార్గం లభిస్తుంది కదా. అందరినీ దుఃఖపు ప్రపంచం నుండి విడిపిస్తారు, అందుకే వారిని ముక్తిప్రదాత అని అంటారు. ఆ నిరాకారుడు వచ్చేందుకు శరీరము కావాలి. కావున కొత్త ప్రపంచాన్ని రచించేందుకు ప్రజాపిత కూడా కావాలి. రచనను

ఇక్కడే రచించాలి. కావున బ్రహ్మాగా కూడా ఇక్కడి మానవుడే కావాలి. సూక్ష్మవతనము నుండి కిందకు దిగి అయితే రారు. ఇప్పుడు ఇది బ్రహ్మా యొక్క రాత్రి అని కూడా అంటారు, కావున ఇది బ్రహ్మా ముఖవంశావళి యొక్క రాత్రి కూడా. ఇప్పుడు అంతిమంలో దీనిని పగలుగా చేయడానికి తండ్రి వచ్చారు. బ్రహ్మా యొక్క రాత్రి పూర్తయితే బి.కె.ల రాత్రి కూడా పూర్తవుతుంది. ప్రజాపిత బ్రహ్మా అని అనడం సరైనదే. నిజానికి మనుష్యాత్మలందరి తండ్రి అని పరమాత్మనే అంటారు. అందరూ వారిని గాడ్ ఫాదర్, పరమపిత పరమాత్మ అని అంటారు. వివేకవంతులైన మనుష్యులు గాడ్ ఫాదర్ అని అన్నప్పుడు మనుష్యులెవరినీ స్మృతి చేయరు. కొందరు, వారు జ్యోతి స్వరూపుడని, బ్రహ్మము అని అంటారు. బ్రహ్మా, విష్ణు, శంకరులనైతే బ్రహ్మము అని అనరు. కావున మొట్టమొదట - మేము బి.కె.లము అని స్వయం యొక్క పరిచయాన్ని ఇవ్వాలి. బ్రహ్మాను కూడా పరమపిత పరమాత్మయే రచిస్తారు, ఆ తర్వాత బ్రహ్మా ముఖము ద్వారా బ్రాహ్మణులను రచించారు. ప్రజాపిత ఉన్నారంటే తప్పకుండా ఎంతోమంది సంతానము కూడా ఉంటారు. ఈ విధముగా వంశవృక్షము పెరుగుతూ ఉంటుంది. బ్రాహ్మణుల వర్ణము మారి సత్యయుగ దేవతలుగా అవుతారు ఎందుకంటే తండ్రి కూర్చుని బ్రాహ్మణులకు రాజయోగాన్ని నేర్పిస్తారు. తండ్రి అంటారు, మీరు నా ద్వారా నన్ను మరియు నా రచనను తెలుసుకోవడం ద్వారా సర్వమునూ తెలుసుకుంటారు. ఇక తెలుసుకోవాల్సింది ఏమీ మిగలదు. ఇంత పెద్ద పరీక్షను మీరు పాసవుతారు అనగా మాస్టర్ జానీ-జాననహార్ గా (సర్వమూ తెలిసినవారిగా) అవుతారు. ఈశ్వరీయ విద్యార్థులుగా కేవలం బ్రాహ్మణులే అవుతారు. దేవతలు, వైశ్యులు లేక శూద్రులు, ఎవ్వరూ ఈశ్వరీయ విద్యార్థులుగా అవ్వరు. భగవానువాచ అన్నది బ్రాహ్మణుల కోసమే ఉంటుంది. ఒకవేళ కృష్ణ భగవానువాచ అని అన్నట్లయితే మరి అది ఎవరి కోసము? తప్పకుండా బ్రాహ్మణులు కావాలి. కావున ప్రజాపిత ద్వారా బ్రాహ్మణులను రచిస్తారు. రుద్ర జ్ఞాన యజ్ఞాన్ని కూడా బ్రహ్మాయే రచిస్తారు. కృష్ణ జ్ఞాన యజ్ఞము అని ఎప్పుడూ అనరు. కావున మొట్టమొదట ఏమని అర్థం చేయించాలంటే - మమ్మల్ని చదివించేవారు స్వయంగా పరమపిత పరమాత్మయే, వారే జ్ఞానసాగరుడు, వారే మా తండ్రి, టీచర్, సద్గురువు. ఇక ఇందులో ఎటువంటి తలక్రిందుల ప్రశ్నలు అడిగే అవసరమే ఉండదు. ఇంతమంది బి.కె.లు ఉన్నారు, ఏదో ఒకరో-ఇద్దరో కాదు. మొట్టమొదట అల్ఫ్ (భగవంతుడు) గురించే చదివించాలి. వారి గురించి తెలియకుండా మనుష్యులు ఏమీ తెలుసుకోలేరు. వారికి ఏమని అర్థం చేయించాలంటే, పరమపిత పరమాత్మ శివుడు బ్రహ్మా ముఖము ద్వారా బ్రాహ్మణులను రచిస్తున్నారు. కేవలం ఒక్క బ్రహ్మా మాత్రమే రచించరు. ఈ పాయింట్లు ధారణ చేయాల్సినవి. బాబా వద్ద జ్ఞానం ఉంది కావున మీకు డెలివరీ చేస్తున్నారు. మీరు జ్ఞాన గంగలు. సాగరుడైతే ఒక్కరే. ఈ బ్రహ్మా కూడా జ్ఞానాన్ని కంఠస్థము చేస్తారు కావున వీరు కూడా జ్ఞాన గంగ అయినట్లు. జ్ఞానాన్ని కంఠస్థము చేసేవారిని జ్ఞాన గంగ అని అంటారు. అందులో స్త్రీ, పురుషులు, ఇరువురూ వస్తారు. జ్ఞానసాగరుడైతే ఒక్క తండ్రి మాత్రమే. ఇక్కడ చూడండి, నీటి సాగరాన్ని అయితే భాగాలు-భాగాలుగా చేసేసారు. సత్యయుగములో ఒక్క సూర్యవంశీ రాజ్యమే ఉన్నప్పుడు సాగరము ఇలా భాగాలుగా ఉండేది కాదు. ఎక్కడికైనా వెళ్ళి షికారు చేసి వచ్చేవారు. అక్కడ నా హద్దులోకి రాకండి అని లేక మా నీటిని తీసుకోకండి అని ఎవరూ అనలేరు. ఇక్కడైతే ఒకరికొకరు నీటిని ఇచ్చుకోవడమే ఆపు చేసేస్తారు. ఎన్ని భాగాలు అయిపోయాయి. ఇప్పుడు మనం ఒక్క సత్య ఖండమైన స్వర్గాన్ని స్థాపన చేస్తున్నాము. తండ్రికి కూడా విచార సాగర మథనము నడుస్తుంది కావుననే అర్థం చేయిస్తారు. జీవాత్మలందరూ నా పిల్లలు అని బ్రహ్మా కూడా అంటారు. ఆదిదేవ్ లేక ఆదమ్ అందరికీ తండ్రి. అలాగని ఆ సమయంలో మనుష్యులు ఎవరూ లేరని, డైరెక్టుగా ఆదమ్ మనుష్యులకు జన్మనిచ్చారని కాదు. అలా కాదు, నిరాకారుడైన తండ్రి మొదట తప్పకుండా ఆదమ్ లోకి రావాల్సి ఉంటుంది, అప్పుడే ముఖవంశావళిని రచిస్తారు. అంతేకానీ నోటి నుండో, ముక్కు నుండో లేక ఆకాశము నుండో జన్మిస్తారని కాదు. ఇవన్నీ భక్తి విషయాలు. మనుష్యులైతే తాబేలు, చేపను కూడా పూజిస్తూ ఉంటారు. కావున మొట్టమొదటి విషయమేమిటంటే, ఆత్మల తండ్రి ఎవరు. వారు తప్పకుండా స్వర్గాన్ని రచిస్తూ ఉండవచ్చు. ఇప్పుడు ఇది నరకము. ఇప్పుడు మనం స్వర్గం కోసం పరమపిత పరమాత్మ ద్వారా రాజయోగాన్ని నేర్చుకుంటున్నాము. బ్రహ్మా కూడా వారి ద్వారానే చదువుకుంటున్నారు. పరమపిత పరమాత్మ ఆత్మలందరి తండ్రి. బ్రహ్మా జీవాత్మల తండ్రి. వారి ముఖవంశావళి అయిన మనం బ్రహ్మాకుమార-కుమారీలము. ఎంతైనా మనకు జ్ఞానాన్ని జ్ఞానసాగరుడైన తండ్రే ఇస్తారు. మనం శ్రీమతముపై నడుస్తాము, అది ఎంతో ప్రసిద్ధమైనది. బ్రహ్మా మతము ఎంతో ప్రసిద్ధమైనది. విష్ణువు దిగి వచ్చినా కానీ నీవు ఒప్పుకోవు అని ఎప్పుడూ అనరు. ఈ విధముగా బ్రహ్మా గురించే అంటారు. వారికి జ్ఞానాన్ని ఇచ్చేది శివుడు. మీరు కూడా శ్రీమతముపై నడుస్తూ శ్రేష్ఠముగా అవుతారు. తండ్రి అర్థం చేయిస్తారు, నేను వచ్చి దేవతా ధర్మాన్ని స్థాపన చేస్తాను. ఆర్యసమాజం వారు ఇన్ని గొడవలేవైతే చేస్తున్నారో, వారికి ఇలా చెప్పండి - మీరు దేవతలనైతే నమ్మరు, మీరు వారిని ఖండిస్తారు, మేము దేవీ-దేవతా ధర్మానికి చెందినవారము. మీ ధర్మం వేరు, దేవీ-దేవతా ధర్మం వేరు. ప్రతి ఒక్కరికీ తమ ధర్మంలో ఏదైనా చేసుకోవడానికి ఫ్రీడమ్ ఉంది. ముసల్మానుల ధర్మం వేరు. మీరు ఇలా ఎందుకు

చేస్తున్నారు అంటూ వారు చాలా వాదోపవాదాలు చేస్తారు. అలాగే మాది ఆది సనాతన దేవీ-దేవతా ధర్మము కావున దాని ప్రచారాన్నే చేస్తాము. మీరు మధ్యలో ఎందుకు జోక్యం చేసుకుంటారు? వారికి కూడా యుక్తిగా అర్థం చేయించాలి. వారితో చర్చించాల్సిన అవసరం లేదు. దాని వల్ల వారేమీ అర్థం చేసుకోరు. ఎవరు వచ్చినా వారికి తండ్రి పరిచయాన్ని ఇవ్వండి. మేము తండ్రి నుండి వారసత్వాన్ని తీసుకుంటున్నాము, మీరు కూడా తీసుకోవాలనుకుంటే రండి. తండ్రి అమరలోకాన్ని స్థాపన చేస్తున్నారు కావున మీరు తప్పకుండా పావనంగా అవ్వాల్సి ఉంటుంది. తండ్రి అంటారు, ఈ రావణుడిపై తప్పకుండా విజయాన్ని పొందాలి. శక్తి సైన్యమైన మేము విజయం పొందుతున్నాము. మా గురువు మాకు విజయం ఎలా పొందాలో నేర్పిస్తున్నారు, మీరు వస్తే మేము మీకు అర్థం చేయిస్తాము. ఒకవేళ మీరూ విజయం పొందాలనుకుంటే మీరు కూడా శక్తిదళములో చేరండి. అంతేకానీ వ్యర్థమైన మాటలు మాట్లాడకండి. కానీ ఎవరివద్దనైతే జ్ఞాన నిధి ఉంటుందో, వారే ఈ మాటలను నషాతో చెప్పగలరు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. జ్ఞానాన్ని కంఠస్థము చేసి మాస్టర్ జ్ఞాన సాగరులుగా లేక జ్ఞాన గంగలుగా అయి పతితులను పావనంగా తయారుచేసే సేవను చేయాలి.

2. ప్రతి ఒక్కరికీ ఎంతో యుక్తిగా అర్థం చేయించాలి, ఎవరితోనూ చర్చించకూడదు. అందరికీ తండ్రి పరిచయాన్ని ఇవ్వాలి.

వరదానము:- పవిత్రత యొక్క పర్సనాలిటీ మరియు రాయల్టీ ద్వారా తండ్రికి సమీపంగా వచ్చే దేహీ-అభిమానీ భవ

ఏ విధంగా శరీరం యొక్క పర్సనాలిటీ ఆత్మలను దేహాభిమానంలోకి తీసుకొస్తుందో, అలాగే పవిత్రత యొక్క పర్సనాలిటీ దేహీ-అభిమానులుగా చేసి తండ్రికి సమీపంగా తీసుకొస్తుంది. పవిత్రత యొక్క పర్సనాలిటీ ఆత్మలను పవిత్రత వైపుకు ఆకర్షిస్తుంది, పవిత్రత యొక్క రాయల్టీ ధర్మరాజపురి యొక్క రాయల్టీని (చెల్లింపు) ఇవ్వడం నుండి విముక్తులుగా చేస్తుంది. ఈ రాయల్టీ అనుసారంగా భవిష్య రాయల్ ఫ్యామిలీలోకి రాగలుగుతారు. దేహీ-అభిమానీ పిల్లలు ఈ పర్సనాలిటీ ద్వారా తండ్రిని సాక్షాత్కారం చేయించే ఆత్మిక దర్పణంగా అవుతారు.

స్లోగన్:- ప్రతి ఒక్కరి విశేషతను చూసే కళ్ళజోడును సదా పెట్టుకుని ఉంటే విశేష ఆత్మగా అవుతారు.

మాతేశ్వరిగారి అమూల్యమైన మహావాక్యాలు

1) మన ఈ ఈశ్వరీయ సత్సంగము సాధారణ సత్సంగము కాదు. ఇది ఈశ్వరీయ స్కూల్, కాలేజ్. ఈ కాలేజ్ లో మీరు రెగ్యులర్ స్టడీ చెయ్యాలి. మిగిలినవేవైతే ఉన్నాయో అక్కడ కేవలము సత్సంగము చెయ్యటము, కొద్ది సమయము అక్కడ వినటము, మళ్ళీ ఎలా ఉన్నవారు అలానే అవుతారు ఎందుకంటే ప్రారబ్ధము తయారయ్యేందుకు అక్కడ రెగ్యులర్ చదువు ఏమీ లభించదు, అందుకే మన సత్సంగము మామూలు సత్సంగమేమీ కాదు. మనదైతే ఈశ్వరీయ కాలేజ్, ఇక్కడ పరమాత్మ కూర్చుని మనల్ని చదివిస్తారు మరియు మనము ఆ చదువును పూర్తిగా ధారణ చేసి ఉన్నత పదవిని ప్రాప్తి చేసుకుంటాము. ఏ విధంగా రోజు చదువుకునే స్కూల్ లో మాస్టర్ చదివించి డిగ్రీ ఇస్తారో, అలా ఇక్కడ కూడా స్వయం పరమాత్మ గురువు, తండ్రి, టీచర్ రూపములో మనల్ని చదివించి సర్వోత్తమ దేవీ-దేవతా పదవిని ప్రాప్తి చేయిస్తారు, అందుకే ఈ స్కూల్లో జాయిన్ అవ్వటము తప్పనిసరి. ఇక్కడకు వచ్చేవారు ఈ జ్ఞానాన్ని తప్పకుండా అర్థం చేసుకోవాలి, అది ఏమిటంటే - ఇక్కడ ఎటువంటి శిక్షణ లభిస్తుంది, ఈ శిక్షణ తీసుకోవటం ద్వారా మనకు ఏ ప్రాప్తి కలుగుతుంది! మనకు స్వయంగా పరమాత్మ వచ్చి డిగ్రీ పాస్ చేయిస్తారు అని మనమైతే తెలుసుకున్నాము మరియు ఒకే జన్మలో మొత్తము కోర్స్ అంతటినీ పూర్తి చెయ్యాలి. కనుక ఎవరైతే మొదటి నుండి చివరి వరకు ఈ జ్ఞానం యొక్క కోర్స్ ను పూర్తిగా చేపడతారో, వారు ఫుల్ పాస్ అవుతారు, మిగిలినవారు ఎవరైతే కోర్స్ మధ్యలో వస్తారో వారు ఇంత జ్ఞానాన్ని అయితే చేపట్టరు, కోర్స్ లో ముందు ఏం జరిగిందో వారికేం తెలుస్తుంది? అందుకే ఇక్కడ రెగ్యులర్ గా చదువుకోవాలి, ఈ జ్ఞానాన్ని తెలుసుకోవటం ద్వారానే ముందుకు వెళ్తారు, అందుకే రెగ్యులర్ స్టడీ

చెయ్యాలి.

2) పిల్లల కొరకు భగవానువాచ, పిల్లలూ - ఎప్పుడైతే పరమాత్మ స్వయంగా ఈ సృష్టిపై అవతరించారో, అప్పుడు ఆ పరమాత్మకు మనము పక్కా చేతిని ఇవ్వాలి కానీ పక్కా సత్యమైన బిడ్డనే బాబాకు చేతిని ఇవ్వగలరు. ఈ తండ్రి చేతిని ఎప్పుడూ వదిలిపెట్టకండి, ఒకవేళ వదిలిపెడితే అనాథలుగా అయి ఎక్కడికి వెళ్తారు! పరమాత్మ చేతిని పట్టుకున్న తర్వాత, మళ్ళీ నేను వదిలేస్తాను అన్న సంకల్పము సూక్ష్మంగా కూడా ఉండకూడదు లేక సంశయము ఉండకూడదు. మేము దాటగలమో లేదో తెలియదు అని అనుకుంటారు. కొందరు ఎలాంటి పిల్లలు ఉంటారంటే, వారు తండ్రిని తెలుసుకోని కారణంగా తండ్రి ఎదురుగా చదువుకుంటున్నా కూడా, మాకు ఎవరన్నా లెక్కలేదు అని అంటారు. ఒకవేళ ఇటువంటి ఆలోచన వస్తే ఇటువంటి అయోగ్యులైన పిల్లలను తండ్రి ఎలా సంభాళిస్తారు, అప్పుడిక అటువంటివారు పడిపోయినట్లే అనుకోండి ఎందుకంటే మాయ పడేసేందుకు చాలా ప్రయత్నిస్తుంది ఎందుకంటే ఈ యోధుడు ఎంతవరకు రుస్తుమ్ గా పహల్వాన్ గా ఉన్నారు అని పరీక్ష తప్పకుండా తీసుకుంటుంది! ఇప్పుడు ఇది కూడా తప్పనిసరి, ఎంతెంతగా మనము ప్రభువు ద్వారా రుస్తుమ్ గా అవుతూ ఉంటామో, అంతగా మాయ కూడా రుస్తుమ్ గా అయ్యి మనల్ని పడేసేందుకు ప్రయత్నము చేస్తుంది. జోడీ పూర్తిగా తయారవుతుంది, ప్రభువు ఎంత శక్తివంతులో మాయ కూడా అంతగానే తన శక్తిని చూపిస్తుంది, కానీ మనకైతే పక్కా నిశ్చయము ఉంది, చివరికి పరమాత్మనే మహా శక్తివంతులు, చివరికి వారి విజయమే ఉంటుంది. శ్వాస-శ్వాసలోనూ ఈ విశ్వాసములో స్థితులవ్వాలి, మాయకు మీ శక్తిని చూపించాలి, వారు ప్రభువు ముందు తమ బలహీనతను చూపించరు, ఒక్కసారైనా సరే బలహీనంగా అయినట్లయితే ఇక సమాప్తమైనట్లు, అందుకే మాయ తన ఫోర్సును చూపించినా కానీ మీరు మాత్రం మాయాపతి చేతిని వదలకూడదు, వారి చేతిని పూర్తిగా పట్టుకున్నట్లయితే ఇక విజయము మీదే అని భావించండి. పరమాత్మ మన యజమాని అన్నప్పుడు వారి చేతిని వదలాలి అన్న సంకల్పము రాకూడదు. ఒకవేళ చేతిని వదిలినట్లయితే అటువంటివారు పెద్ద మూర్ఖులైనట్లు, అందుకే పరమాత్మ అంటారు, పిల్లలూ - నేను స్వయం సమర్థునిగా ఉన్నప్పుడు నాతో ఉన్నందుకు మీరు కూడా తప్పకుండా సమర్థులుగా అవ్వాలి. అర్థమైందా పిల్లలూ. అచ్ఛా, ఓం శాంతి.